RNI-TELTEL/2017/72695

8 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :185

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## ఆ మాటల్లో తప్పేముంది?

### ఎస్సీ, ఎస్టీలు, మహిళలపై వివక్షను ఎత్తిచూపడం తప్పా: స్టాలిన్

### స్వామీజీ దిష్టిబొమ్మల దహనం వద్దు

### డీఎంకే కార్యకర్తలకు ఉదయనిధి పిలుపు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తన కుమారుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై ఎట్టకేలకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. ఆయన వ్యాఖ్యల్లో తప్పేముందని ప్రశ్నించారు. సనాతన ధర్మం బోధించే అమానుష సూత్రాలపై ఉదయనిధి కొన్ని వ్యాఖ్యలు చేశారని, ఎస్సీ, ఎస్టీలు,

వివరాలు 2లో..

## పొత్తుపై తేల్చని కాంగ్రెస్..

# నారాజ్‌లో కామ్రేడ్స్?



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల పొత్తుపై ఎటూ తేలడం లేదు. ఈ అంశంపై కాంగ్రెస్? జాతీయ నేతలు తప్ప ఆ పార్టీ రాష్ట్ర నేతలు ఎవ్వరూ నోరుమెదపడం లేదు. కనీసం చర్చలు కూడా జరపడం లేదు. దీంతో సీపీఎం, సీపీఐ లీడర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఏదో ఒకటి ముందే తేల్చాలని లెఫ్ట్? పార్టీలు పట్టుబడుతున్నాయి. కానీ, ఇంకా చర్చలు కూడా మొదలు కాలేదు. లెఫ్ట్? పార్టీలు అడుగుతున్న సీట్లలో పోటీకి కాంగ్రెస్? లీడర్ల నుంచి కూడా భారీగా డిమాండ్? ఉండడం పొత్తుల అంశాన్ని ముందుకు పడనివ్వడం లేదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తులేదని తేలడంతో సీపీఎం, సీపీఐ కలిసి పోటీ చేయాలని యోచించాయి. ఈ క్రమంలో ఆయా పార్టీల నేతలకు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్

వివరాలు 2లో..

## తీన్మార్ మల్లన్న పార్టీ పేరు.. తెలంగాణ నిర్మాణ పార్టీ



### అభ్యంతరాలుంటే ఈ నెల 20లోపు చెప్పాలని ఈసీ ప్రకటన

హైదరాబాద్(శుభ తెలంగాణ): తీన్మార్ మల్లన్న తను స్థాపించబోయే కొత్త పార్టీని 'తెలంగాణ నిర్మాణ పార్టీ' పేరుతో ఎన్నికల కమిషన్?కు అప్లై చేసుకున్నారు. పార్టీ పేరుపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాల్సిందిగా ప్రజలను ఈసీ కోరింది. ఈ మేరకు ఈసీ వెబ్‌సైట్‌లో ఒక ప్రకటన జారీ చేసింది. ఈ నెల 20వ తేదీలోపు అభ్యంతరాలు, ఫిర్యాదు స్వీకరిస్తామని తెలిపింది. తెలంగాణ నిర్మాణ పార్టీ అధ్యక్షుడుగా తీన్మార్ మల్లన్న, ప్రధాన కార్యదర్శిగా మాదం రజనీ కుమార్, కోశాధికారిగా ఆర్ భావన ఉన్నట్లుగా పేర్కొన్నది. కొత్త పార్టీ పెట్టనున్నట్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో తీన్మార్ మల్లన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పార్టీ పేరును కూడా అప్పుడే వెల్లడించారు.

## మీ పలుకుబడిని మరింత పెంచుకోండి



### ఇండియా పట్ల ఉన్న సానుకూలతను వాడుకోండి

జీ-20 సమ్మిట్‌ను అందుకోసం ఉపయోగించండి

భారత్ పేరు మార్పుపై రాద్ధాంతం అవసరమా..?: చైనా

వివరాలు 2లో..

## దుస్తులు తీసి గుడికి వెళ్లడం దేవుడిని అవమానించడమే



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేవుడి వద్ద కూడా కులమతాల బేధాలు చూపడం, దస్తులు తీసి గుడిలోకి వెళ్లడం దేవుడిని అవమానించడమేనని

వివరాలు 2లో..

## చర్చలే ఏకైక మార్గం

### యుద్ధాలకు ప్రస్తుతం తావు లేదు

### తూర్పు ఆసియా సమావేశాల్లో మోదీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వివాదాలను పరిష్కరించు కోవటానికి ఏకైక మార్గం చర్చలు, దౌత్యమార్గాలేనని అంతర్జాతీయ సమాజానికి ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. యుద్ధాలకు ప్రస్తుత ప్రపంచంలో చోటు లేదన్నారు. ఇండొనేషియా రాజధాని జకార్తాలో జరిగిన 18వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాలను ఉద్దేశించి మోదీ గురువారం ప్రసంగించారు.

వివరాలు 2లో..







# జీ20 అధినేతల రాక నేడే

### తొలుత సునాక్, కిషిదా, సాయంత్రానికి బైడెన్

సమావేశాలపై ఉత్సాహంగా బైడెన్

ఢిల్లీ రాగానే ప్రధాని మోదీతో చర్చలు

సదస్సులో పుతిన్‌కు సందేశమూ లేదు

సమావేశాలకు రాజధాని సర్వం సిద్ధం

డిన్నర్‌కు అదానీ, అంబానీకి ఆహ్వానం

మీ పలుకుబడి పెంచుకోండి

ఇండియా పట్ల ఉన్న సానుకూలతను వాడుకోండి

పేరు మార్పుపై రాద్ధాంతమా?: చైనా

'భారత్' అభ్యర్థన వస్తే చూస్తాం: ఐరాస

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న జి-20 సదస్సుకు శుక్రవారం వివిధ దేశాల అధినేతలు తరలిరానున్నారు. తొలుత బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్, జపాన్ ప్రధాని కిషిదా, సాయంత్రానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఢిల్లీ చేరుకుంటారు. సదస్సులో ముఖ్యమైన కార్యక్రమాల పట్ల బైడెన్ ఉత్సుకతతో ఉన్నారని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. సతీమణి జిల్ బైడెన్ కొవిడ్‌కు గురైన నేపథ్యంలో.. బైడెన్‌కు వరుసగా పరీక్షలు చేశారు. వాటిలో నెగెటివ్‌గా తేలిందని.. భారత పర్యటనకు అధ్యక్షుడు పూర్తిగా సిద్ధమయ్యారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ జీన్ పియర్రి వివరించారు. గురువారం సాయంత్రం మరోసారి పరీక్ష ఉంటుందనితెలిపారు. కాగా, శుక్రవారం సాయంత్రం భారత్‌కు చేరుకునే బైడెన్.. ఆ వెంటనే ప్రధాని మోదీ(%ూవీ వీశీఱ%)తో సమావేశంలో పాల్గొననున్నారు. వైట్‌హౌస్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కో ఆర్డినేటర్ జాన్ కిర్బీ


వివరాలు 2లో..

## తెలంగాణ నుంచి కల్వకుంట్ల కుటుంబాన్ని తరిమికొట్టాలి

### కారు ఢిల్లీకి వెళ్లి కమలంగా మారుతోందని రేవంత్ విసుర్లు

### ఇండియా కూటమి పేరు పలకడం ఇష్టంలేకే భారత్‌గా మారుస్తున్నారని వ్యాఖ్య

### నిజాంల నుండి తెలంగాణకు విముక్తి కలిగించింది వల్లభాయ్ పటేల్ అన్న రేవంత్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇండియా కూటమి పేరు పలకడం ఇష్టంలేకనే దేశం పేరును భారత్‌గా మారుస్తామంటున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్డీయే అధికారంలోకి వచ్చాక దేశంలో ఎంతోమందికి రక్షణ లేకుండా పోయింద న్నారు. పెరిగిన ధరలను, మణిపూర్ అంశాలపై మోదీ పార్లమెంటులో చర్చించకుండా పారిపో యారన్నారు. కాంగ్రెస్ పార్టీని తిట్టేందుకే ఆయన సమయం కేటాయిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఏం చేసిందని మోదీ, బీజేపీ నేతలు అడుగుతున్నారని, కానీ గుజరాత్‌లో ఆయన తిరుగుతున్న విమానాశ్రయాన్ని నిర్మించింది కాంగ్రెస్ అని గుర్తుంచుకోవాలన్నారు. నిజాం నవాబుల నుంచి తెలంగాణకు విముక్తి కలిగిం చింది కాంగ్రెస్ నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. విభజించి,

వివరాలు 2లో..

# జీ20 అధినేతల రాక నేడే

- మొదటి పేజి తరువాయి
మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవకాశాలు కల్పించడం, వాతావరణం నుంచి సాంకేతికత వరకు అమెరికన్ల కీలక ప్రాధాన్యతలపై పురోగతి, జి-20 కూటమి పట్ల అమెరికా నిబద్ధతను చాటేలా బైడెన్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. జి-20 సదస్సు(%+-20 రాబఎఎత్%)కు మోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు. జి-20 సమావేశాలకు ఢిల్లీ సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఆయా దేశాల అధినేతలు, ప్రతినిధులు చేరుకోనున్నారు. సదస్సుకు గైర్హాజరవుతున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. వీడియో సందేశాన్నీ విడుదల చేయబోవడం లేదు. విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షిస్తారు. జి-20 సదస్సుకు బైడెన్ సహా పలు పశ్చిమ దేశాల అధినేతలు హాజరవుతున్నందున.. పుతిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత నెల దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులోనూ లవ్రోవ్ రష్యా ప్రతినిధిగా పాల్గొన్నారు. చివర్లో పుతిన్ వీడియో సందేశం ఇచ్చారు. ఉక్రెయిన్ విషయంలో పశ్చిమ దేశాల తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు.

జి20 సదస్సులో మాత్రం ఆయన ప్రమేయం ఉండడం లేదు. కాగా, సదస్సుకు హాజరవుతున్న విదేశీ నేతల్లో ముందుగా బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ భారత్‌కు చేరుకోనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1.40గంటలకు ఆయన రానున్నారు. 2.15కు జపాన్ ప్రధాని కిషిదా ఢిల్లీలో దిగుతారు. కాగా, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినిబు మంగళవారమే రాగా.. మారిషస్ అధ్యక్షుడు, యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు గురువారం చేరుకున్నారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సాయంత్రం 7గంటలకు, చైనా ప్రధాని లీ కియాంగ్ రాత్రి 7.45గంటలకు దిగుతారు. అర్జెంటీనా, ఇటలీ, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, జపాన్, సౌదీ అరేబియా, కొరియా, ఈజిప్ట్, ఆస్ట్రేలియా, యూఏఈ, నెదర్లాండ్స్, బ్రెజిల్, ఇండోనేసియా, తుర్కియే, స్పెయిన్, సింగపూర్ దేశాధినేతలు, ఆఫ్రికన్ యూనియన్ ప్రతినిధులు శుక్రవారమే వస్తా రు. జర్మనీ చాన్సలర్ స్కోల్జ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ శనివారం హాజరవుతారు. వీరికి విమానాశ్రయంలో కేంద్ర సహాయ మంత్రులు స్వాగతం పలుకుతారు.

**బైడెన్‌కు పటిష్ఠ భద్రత**

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ శుక్రవారం సాయంత్రం 6.55గంటలకు పాలెం విమానాశ్రయానికి రానున్నారు. ఆయనకు కేంద్ర మంత్రి జనరల్ వీకే సింగ్ స్వాగతం పలుకుతారు. బైడెన్, అమెరికా ప్రతినిధి బృందం ఐటీసీ మౌర్య హోటల్‌లో బస చేయనుంది. అమెరికా అధ్యక్షుడితో సదస్సు సందర్భంగా.. శుద్ధ ఇంధనం, వాతావరణ మార్పులపై భారత ప్రధాని మోదీ చర్చించనున్నారు. బైడెన్ గురువారమే భారత్ బయల్దేరారు. ఆయనకు ఢిల్లీలో మూడంచెలతో కూడిన భద్రత కల్పించనున్నారు. అమెరికా అధ్యక్షుడి వాహనమైన కాడిలాక్ కారు 'బీస్ట్'ను బోయింగ్ సి-17 గ్లోబ్ మాస్టర్3లో తీసుకురానున్నారు. కాగా, భార్య జిల్‌కు కొవిడ్ పాజిటివ్ రావడంతో బైడెన్ పర్యటనపై అనుమానాలు నెలకొన్నాయి. రెండుసార్లు చేసిన పరీక్షల్లో నెగెటివ్ రావడంతో బైడెన్ ప్రయాణానికి మార్గం సుగమమైంది.

**రేపటి డిన్నర్‌కు గౌతమ్ అదానీ!**

జి20 దేశాధినేతల గౌరవార్థం శనివారం రాత్రి మోదీ ఇచ్చే విందుకు 500 మంది పారిశ్రామికవేత్తలకు భారత్ ఆహ్వానాలు పంపింది. వీరిలో అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ, రిలయన్స్ ఇం డస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ సహా పలువురు పాల్గొననున్నారు.

**సదస్సుకు ఒడిసా గిరిజన మహిళ**

సాలూరు రూరల్, సెప్టెంబరు 7: జీ-20 దేశాల సదస్సులో పాల్గొనే అరుదైన అవకాశం ఒడిసా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లాలో మారుమూల గ్రామం నౌగుడకి చెందిన గిరిజన మహిళా రైతు రైమతి ఘుయురియా (36)కు దక్కింది. ఇందుకోసం ఆమె గురువారం ఢిల్లీ చేరుకున్నారు. భారత్‌లో సాగవుతున్న చిరుధాన్యాలపై ఈనెల 9న ఆమె ప్రదర్శన ఇవ్వనున్నారు. సేంద్రియ పద్ధతుల్లో చిరుధాన్యాల సాగుపై వివరించనున్నారు. 72 రకాలకు పైగా సంప్రదాయ దేశీ విత్తనాలను రైమతి ఘుయురియా సంరక్షిస్తున్నారు. వాటిలో మినుము, రాగి, పెసలుతోపాటు చిరుధాన్యాల విత్తనాలు ఉన్నాయి. ఆమె కుటుంబంలో ముందు తరం సంరక్షించిన సంప్రదాయ విత్తనాలను ఆధునిక పద్ధతులు జోడించి జాగ్రత్త చేస్తున్నారు. గిరిజన రైతుల గ్రూపు ఏర్పాటు చేసి 2,500 మంది రైతులకు సేంద్రియ సాగు, దేశీయ వరి విత్తనాల తయారీ, వరుసల విధానంలో వరి, చిరుధాన్యాల సాగుపై ఆమె అవగాహన కల్పిస్తున్నారు.

# పొత్తుపై తేల్చని కాంగ్రెస్.. నారాజ్‌లో కామ్రేడ్స్?

- మొదటి పేజి తరువాయి
మాణిక్ రావ్ ఠాక్రే ఫోన్?చేసి కాంగ్రెస్?తో పొత్తులపై సంప్రదింపులు జరిపారు. ఆ తర్వాత ఏఐసీసీ ప్రతినిధి ఒకరు సీపీఎం, సీపీఐ రాష్ట్ర నేతలతో విడివిడిగా రహస్యంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాము పోటీ చేయాలనుకుంటున్న సెగ్మెంట్ల వివరాలను లెఫ్ట్? పార్టీలు అందజేశాయి. భద్రాచలం, పాలేరు, మిర్యాలగూడ, మధిర, ఇబ్రహీంపట్నం సెగ్మెంట్లలో పోటీకి సీపీఎం.. కొత్తగూడెం, హుస్నాబాద్, మునుగోడు, బెల్లంపల్లి, దేవరకొండ స్థానాల్లో పోటీకి సీపీఐ లిస్టులను ఇచ్చాయి. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోటీకి ఆశావహుల నుంచి కాంగ్రెస్? పార్టీ అప్లికేషన్లను తీసుకుంది. అయితే.. సీపీఎం, సీపీఐ అడుగుతున్న సీట్లలో కాంగ్రెస్? తరఫున పోటీకి 94 మంది అప్లయ్? చేసుకున్నారు. తమ పార్టీలోనే డిమాండ్? ఎక్కువగా ఉండటంతో కాంగ్రెస్? రాష్ట్ర నేతలు పొత్తులపై మౌనం దాల్చారు.

**లెఫ్ట్ కోరుతున్న సీట్లలో కాంగ్రెస్? నుంచి గట్టి పోటీ**

సీపీఎం, సీపీఐ అడిగిన పది స్థానాల్లో ఏకంగా 94 మంది కాంగ్రెస్ ఆశావాహులు టికెట్? కోసం అప్లై చేసుకున్నారు. సీపీఎం అడుగుతున్న స్థానాల్లో భద్రాచలం, మధిర రెండు కూడా కాంగ్రెస్ సిట్టింగ్ సీట్లు కాగా.. ఇబ్రహీంపట్నం సెగ్మెంట్?లో గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారు. పాలేరు స్థానంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు కాంగ్రెస్?లో చేరే అవకాశాలున్న షర్మిల, తుమ్మల కూడా పోటీకి సై అంటున్నారు. మిర్యాలగూడ టికెట్?కోసం జానారెడ్డి కుమారుడు అప్లై చేసుకున్నారు. సీపీఐ పోటీ చేయాలనుకుంటున్న స్థానాల్లోనూ కాంగ్రెస్? నుంచి గట్టి పోటీ ఉంది. హుస్నాబాద్?లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ బరిలో నిలిచేందుకు సిద్ధమవుతుండగా.. మునుగోడు టికెట్ కోసం పాల్వాయి స్రవంతి, కృష్ణారెడ్డి పట్టుపడుతున్నారు. పాలేరు టికెట్? తుమ్మలకు కేటాయిస్తే, కొత్తగూడెం టికెట్? తనకు ఇవ్వాలని పొంగులేటి పట్టుపడుతున్నట్టు తెలిసింది. లెఫ్ట్? పార్టీలు కోరుతున్న సీట్లలో సొంత పార్టీ నుంచే పోటీకి ఆశావహులు ఎక్కువగా ఉండటంతో పొత్తులపై కాంగ్రెస్? రాష్ట్ర నేతలు ముందుకు రావడం లేదు.

**ముందే తేల్చాలంటున్న కామ్రేడ్లు**

తాము పోటీ చేయాలనుకుంటున్న సీట్ల వివరాలను గత నెలలోనే ఏఐసీసీ నేతకు తెలిపినప్పటికీ ఇప్పటికీ పొత్తులపై ఎటూ తేలకపోవడంతో లెఫ్ట్ పార్టీల నేతలు అసంతృప్తితో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఏదైనా ముందే తేల్చాలని వారు కోరుతున్నారు. అయితే.. కాంగ్రెస్?లోని ఇద్దరు కీలక నేతలు మాత్రం లెఫ్ట్? పార్టీలతో పొత్తును వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇదిలా ఉంటే, మూడ్రోజుల కింద సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం జరగ్గా.. దాంట్లో కాంగ్రెస్?తో పొత్తు అంశాన్ని జాతీయ నాయకత్వానికి అప్పగించినట్టు తెలిసింది. ఇందులో భాగంగా బుధవారం రాత్రి సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. సీట్లు, పొత్తుపై ఏదో ఒకటి తేల్చాలని నారాయణ కోరినట్టు తెలిసింది.

# విద్యార్థులను గన్‌పెట్టి బెదిరించలేదు..

హనుమకొండ క్రైం, : కేయూ పాలక మండలిని వెనకేసుకుని రావడానికి తాను విద్యార్థులపై గన్‌పెట్టి బెదిరించానని, విద్యార్థులను ఎన్‌కౌంటర్ చేస్తానని భయభ్రాంతులకు గురి చేసినట్టు కొందరు విద్యార్థు లు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పోలీసు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం కేయూ ఉపకులపతి ఆచార్య రమేష్, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ మురళితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ రంగనాథ్ మాట్లాడారు. ఈ నెల 4, 5 తేదీలలో కేయూ ప్రిన్సిపాల్ చాంబర్‌లోకి కొందరు ఏబీవీపీ వి ద్యార్థులు చొరబడి అక్కడి కంప్యూటర్లు, ఫర్నీచర్ ధ్వంసం చేసినట్టు కేయూ పోలీసులకు ఫిర్యాదు అందిందని, దీనిపై సుమారు 10మంది విద్యార్థులను అదుపులోకి తీసుకుని విచారించి వైద్యపరీక్షలు నిర్వహించిన తర్వా త కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచామన్నారు. కానీ కొందరు విద్యార్థులు పోలీసులపై బురదచల్లాలనే కుట్రతో న్యాయమూర్తి ఎదుట పాత దెబ్బలను చూపించి పోలీసులు కొట్టినట్టు అబద్దం చెప్పారన్నారు. తిరిగి వారికి రెండో సారి ఎంజీఎంలో డాక్టర్ శ్రీలేఖతో వైద్యపరీక్షలు నిర్వహించగా, నెల కిందట జరిగిన దెబ్బలని డాక్టర్లు నిర్ధారించినట్టు వెల్లడించారు. ఎంజీఎంలో సైతం డాక్టర్‌లను బెదిరించేందుకు వందమందకిపైగా ఏబీవీపీ విద్యార్థులు చుట్టుముట్టి తప్పుడు రిపోర్టు ఇవ్వాలని బెదిరించినట్టు తెలిపారు. కేయూలో ఈ యేడు ఫిబ్రవరి మాసంలో బైరి నరేషపై దాడి చేసిన వా రిలో ఈ విద్యార్థులే ఉన్నారన్నారు. అప్పుటి ఘటనలో ఉన్నవారిపై కేసు న మోదు చేస్తే అదే వ్యక్తులు ప్రస్తుతం పోలీసులపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. నరేషపై దాడి ఘటనలో విద్యార్థులపై ఐపీసీ 307 సెక్షన్ కేసు నమోదు చేయాల్సి ఉండగా, విద్యార్థులను బిడ్డల్లా భావించి, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఐపీసీ 327 కింద కేసు నమోదు చేశామన్నారు.కేయూలో పీహెచ్‌డీ సీట్ల కేటాయింపులో బెదిరింపులు, దాడులు చేసిన వారి పూర్తి సీసీ పుటేజీలు తమ



వద్ద ఉన్నాయని అన్నారు. తప్పులు జరిగితే కోర్టుకు వెళ్లి సమస్య పరిష్కరించుకోవాలే తప్ప చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే పోలీసులంటే ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. మెరిట్ విద్యార్థులకు మాత్రమే సీట్లు వస్తాయి తప్ప.. బెదిరింపులకు సీట్లు రావని గుర్తుంచుకోవాలన్నారు. తమపై ఆరోపణలు చేసిన అంబాల కిరణ్, ప్రశాంత్‌పై గతంలో క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఈ గొడలకు సైతం వారే ప్రధాన కారణం అన్నారు. వీరితో పాటు మరో ఎనిమిది మంది ఉన్నారని, వీరంతా నాన్‌బోర్డర్స్‌గా కేయూలో సమస్యలు సృష్టిస్తారని అన్నారు.కేయూ వీసీ ఆచార్య రమేష్ మాట్లాడుతూ.. 3, 4 రోజులుగా కేయూలో జరుగుతున్న గొడవలు అందరూ చూస్తున్నారని, కొందరు విజ్ఞత కోల్పోయిన విద్యార్థులు భౌతిక దాడులకు పాల్పడి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. 2017లో నిర్వహించిన పీహెచ్‌డీ ఎంట్రెన్స్‌లో తక్కువ మా ర్కులు వచ్చిన వారికి రెండో జాబితాలో సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేయ డం, 2021లో నిర్వహించిన పీహెచ్‌డీ పరీక్షలో ప్రతిభావంతులను కాదని తక్కువ మార్కులు వచ్చిన వారికి సీట్లు ఇవ్వాలని దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇటీవల తన చాంబర్‌లో దాడి చేసిన మాచర్ల రాజు, అడవెల్లి నాగరాజు, అంబాల కిరణ్, అంకిళ్ల శంకర్, మట్టెడ కుమారస్వామిలకు పీహెచ్‌డీ ఎంట్రన్స్‌లో తక్కువ మార్కులు వచ్చాయని, ఎక్కువ మార్కులు వచ్చిన వారిని కాదని వీరికి ఎలా సీట్లు కేటాయించాలని అన్నారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ ఆధారంగా పీహెచ్‌డీ సీట్లు కేటాయిస్తామని అన్నారు. సీట్ల కేటాయింపులో ఏదైనా తేడాలు ఉంటే కోర్టుకు వెళ్లి పరిష్కరించుకోవాలి లేదా ఆర్‌టీఏ ద్వారా మార్కుల జాబితా తీసుకుని తప్పును ప్రశ్నించాలన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ కిరణ్‌కుమార్, జితేందర్‌రెడ్డి, మధుసూధన్‌తో పాటు కేయూ అధ్యాపకులు పాల్గొన్నారు.

## మీ పలుకుబడిని మరింత పెంచుకోండి

న్యూఢిల్లీ, : జీ-20 సమావేశాల కోసం ప్రపంచ దేశాలకు ఆతిథ్యమిస్తున్న భారత్.. ఆ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సింది పోయి.. పేరు మార్పు అంశంపై దృష్టిసారించడం విడ్డూరంగా ఉందని చైనా అధికార పత్రిక గ్లోబల్ టైమ్స్ విమర్శించింది. ప్రపంచంలో తన పలుకుబడి, ప్రాముఖ్యాన్ని మరింత పెంచుకోవడానికి భారత్ జీ-20 శిఖరాగ్ర సమావేశాలను ఉపయోగించుకోవాలని.. పేరు మార్పు కంటే మరింత ముఖ్యమైన అంశాలపై ఫోకస్ పెట్టాలని హితవు పలికింది. విప్లవాత్మక సంస్కరణలు చేయకుండా.. ఇండియా విస్తృతమైన అభివృద్ధిని సాధించలేదని స్పష్టం చేసింది. భారత్ ఎదుగుదలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని, ఆ దేశం పట్ల విశ్వాసం మరింత పెరుగుతోంది, ఈ అవకాశాన్ని మరింత అభివృద్ధి చెందేందుకు ఉపయోగించుకోవాలని సూచించింది. జీ-20 సమావేశాల దృష్ట్యా ప్రపంచమంతా భారత్ వైపు చూస్తున్న నేపథ్యంలో.. పేరు మార్పును తెరపైకి తెచ్చి ఆ దేశం ప్రపంచానికి ఏం సందేశమిస్తోందని చైనా ప్రశ్నించింది.

## దుస్తులు తీసి గుడికి వెళ్లడం దేవుడిని అవమానించడమే

- మొదటి పేజి తరువాయి
కర్ణాటక సీఎం సిద్దరామయ్య అభిప్రాయపడ్డారు. నారాయణగురు జయంతి వేడుకల్లో గురువారం పాల్గొన్న ఆయన, తన అభిప్రాయాల్ని పంచుకున్నారు. ఓ సారి తాను దేవాలయానికి వెళ్లగా చొక్కా లేకుండా రావాలని సూచించారని గుర్తు చేసుకున్నారు. అందుకు తాను గుడిలోకి ప్రవేశించేది లేదని చెప్పానని అన్నారు. గుడిలో దర్శనానికి దుస్తులు లేకుండా వెళ్లడం దేవుడిని అవమానించినట్లే అని అన్నారు. దేవుడి దృష్టిలో అందరూ సమానమేనని అన్నారు. కులవ్యవస్థ నిర్మూలించేందుకు దళిత, బ్రాహ్మణ వర్గీయులకు బసవణ్ణ కులాంతర వివాహాలు జరిపించారని అన్నారు. కులాల మధ్య గొడవలు రేపే శక్తులు నారాయణగురు కాలంలోను ఉండేవని, ఇప్పటికీ కొనసాగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. 'మీకు ప్రవేశం లేని ఆలయాలకు వెళ్లకండి. మీరే దేవాలయాలను నిర్మించుకుని పూజలు చేయండి' అని నారాయణగురు విప్లవాత్మక సూచన చేశారని అన్నారు. కేరళలో ఇదే విధానంతో 60కి పైగా ఆలయాలను నిర్మించారని అన్నారు. కాగా, తమిళ మంత్రి ఉదయనిధి సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన తరుణంలో.. సిద్దరామయ్య వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## ఆ మాటల్లో తప్పేముంది?

- మొదటి పేజి తరువాయి
మహిళల పట్ల వివక్ష చూపే సనాతన సూత్రాలపైనే ఆయన తన అభిప్రాయాలను చెప్పారని.. అంతేతప్ప ఏ మతాన్నీ, మత విశ్వాసాలను కించపరచలేదని గురువారం ఓ ప్రకటనలో వివరణ ఇచ్చారు. పుట్టుక ఆధారంగా వివక్షను సమర్థించే తిరోగమన వర్ణాశ్రమ మనువాద సనాతన భావజాలానికి వ్యతిరేకంగా పెరియార్, మహాత్మా ఫూలే, అంబేడ్కర్, నారాయణగురు, వల్లలార్, వైకుంఠర్ వంటి చాలామంది నాయకులు గతంలో మాట్లాడారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ తన మంత్రివర్గ సమావేశంలో ఉదయనిధి వ్యాఖ్యలపై దీటుగా స్పందించాలని పేర్కొన్నట్లు తెలిసి నిరుత్సాహపడ్డానని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాగా.. తన తలకు వెల కట్టిన స్వామీజీతో పాటు ఇతరుల దిష్టిబొమ్మల్ని డీఎంకే కార్యకర్తలు, అభిమానులు దహనం చేస్తుండడంపై మంత్రి ఉదయనిధి స్పందించారు. అలా చేయొద్దని పిలుపిచ్చారు. మరోవైపు.. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి ఉదయనిధిని, ఆ సమయంలో అక్కడే ఉండి కూడా నోరు మెదపని రాష్ట్ర దేవాదాయ మంత్రి పీకే శేఖర్‌బాబును తక్షణం పదవుల నుంచి తొలగించాలని కోరుతూ తమిళనాడు బీజేపీ గురువారం గవర్నర్ ఆర్ఎన్ రవిని కలిసి వినతిపత్రం సమర్పించింది.

## చర్చలే ఏకైక మార్గం

- మొదటి పేజి తరువాయి
ఉగ్రవాదం, తీవ్రవాదం, భౌగోళిక, రాజకీ య వివాదాలే నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లని అన్నారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, భౌగోళిక సమగ్రతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు అంతర్జాతీయ చట్టాలకు అందరమూ కట్టుబడి ఉండాలని చెప్పారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఏకపక్ష పోకడలపై పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, 'ఐరాస సముద్ర చట్ట ఒప్పందానికి' (యూఎన్‌సీఎల్ఓఎస్) అనుగుణంగా దక్షిణ చైనా సముద్రానికి సం బంధించి ఒక నియమావళి ఉండాల్సిన అవసరం ఉందని మోదీ సూచించారు. కాగా, భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిందేనని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ గట్టిగా చెబుతున్నారని ఆయన అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజార్రిక్ వెల్లడించారు. సదస్సులో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు.

## తెలంగాణ నుంచి కల్వకుంట్ల కుటుంబాన్ని తరిమికొట్టాలి

- మొదటి పేజి తరువాయి
పాలించు అనే విధానంతో బీజేపీ ముందుకు సాగుతోందని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ నుంచి తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కారు ఢిల్లీకి వెళ్లి క్రమంగా కమలంగా మారుతోందని బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే అభిప్రాయంతో మాట్లాడారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : గుత్తా

పూజల్లో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే భాస్కర్‌రావు



దామరచర్ల, సెప్టెంబరు 7: ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేంద ర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. మండలంలోని కల్లెపల్లిలో దేవాదాయ నిధుల నుంచి రూ.50లక్షలతో చేపట్టనున్న బంగారు మైసమ్మ ఆలయ పునర్‌నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఆరాధ్య దైవం బంగారు మైసమ్మతల్లిని అన్ని వర్గాల భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూజారులకు గౌరవ భృతి రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచిందన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచందర్‌నాయక్, ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయ సంహారెడ్డి, జడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాంనాయక్, ఎంపీపీ నంది నిరవితేజ, సర్పంచ్ జనార్ధన్, ఎంపీటీసీ శారదపాచ్చు నాయక్, ఆల య చైర్మన్ బాష్యానాయక్, ఆలయ కార్యనిర్వహ ణాధికారి గుజ్జుల కొండారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గం పూడి నారా యణరెడ్డి, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, తులసీదాస్‌నాయక్, పగిడపాటి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పంజాల రామాంజనేయులు గౌడ్



**వలిగొండ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోకారం గ్రామానికి చెందిన కోళ్ల శ్రీరాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు దానయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు పాండు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్, రావి నరసింహ చారి గణేష్, మందుల సత్తి ,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారం.

● ప్రజా ఆశీర్వాద యాత్రలో హుస్సేన్ నాయక్.



**గూడూరు మహబూబాబాద్ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** ప్రజల కష్టాలు తెలుసుకుని వారి కష్టసుఖాలలో పాలుపంచుకొని రాబోయే రోజులలో తెలంగాణలో కూడా బిజెపి జెండా ఎగరడం ఖాయమని గురువారం ప్రజా ఆశీర్వాద యాత్ర లో భాగంగా ఇంటింటి ప్రచారంలో బిజెపి రాష్ట్ర మోర్చా అధ్యక్షులు జాటోత్. హుస్సేన్ నాయక్ ప్రచారంలో అన్నారు. తండాలకు సరిగా రోడ్డు లేని దుస్థితి నెలకొన్నదని ప్రజల కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వాలు ఎందుకు ఉండి అని మండిపడ్డాడు. ప్రతి కుటుంబానికి ఎన్నో చేశాము ఈవో చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమీ చేయలేదని ఇకనైనా వారి ఆలోచనలు మార్చుకొని బిజెపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి గౌరవలేని బుద్ధి ప్రతిపక్షాలది ఆయన ప్రచారంలో మాట్లాడుతూ చిన్న ఎల్లాపురం, భూపతి పేట, సీతానాగరం, కొమ్ములవంచ గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా సీతానాగరం గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి లో బిజెపి జెండా ను హుస్సేన్ నాయక్ ఆవిష్కరించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారంలో పాల్గొని ప్రజల కష్టాలను తెలుసుకొని రాబోయే రోజులు బిజెపి పాలనలో మంచి రోజులు ఉన్నాయని తెలిపారు. యాత్రలో మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ జిల్లా అధ్యక్షులు రాంబాబు జిల్లా అధ్యక్షులు సురేందర్ , మెరుగు మల్లయ్య శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**నర్సింహులపేట, సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో శ్రీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణుడిని ప్రత్యేకంగా అలంకరించారు. భారీ ఎత్తున ఆలయానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్ల కార్యక్రమాన్ని యువత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, మహి మెమోరియల్ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఉపేంద్ర చారి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చిండంటే... నెరవేరుస్తాడు అంతే.

● ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఉప సర్పంచ్: వల్లెపు.వరుణ్ నాగరాజ్.



**గూడూరు మహబూబాబాద్ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట ఇచ్చిండంటే చేసి తీరుతాడు అని గూడూరు మండలం మరిమిట్ట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వల్లేపు.నాగరాజ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. మరిమిట్ట గ్రామంలోని ఎన్ హెచ్ 365 నుండి బంధాల గడ్డ తండాకు బీటీ రోడ్డును మంజూరు చేస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న మహోన్నత నాయకుడు ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాత్రమే అని ఆయన అన్నారు. బుధవారం ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఎంపీడీవో ఆఫీస్ లో ప్రకటించిన బీటి రోడ్ల లిస్టులో బంధాల గడ్డకు కూడా రోడ్డును కేటాయించినందుకు గ్రామ ప్రజల తరఫున తండావాసుల తరఫున నాగరాజ్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ధన్యవాదాలు తెలిపి జీవిత కాలమంతా ఎమ్మెల్యే కు రుణపడి ఉంటామని అన్నారు.

# మాదక ద్రవ్యాల అమ్మే ముఠాను గుర్తు రట్టు చేసిన పోలీసులు




**హైదరాబాద్ సిటీ బ్యూరో సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**మోకిలా పోలీసులు మరియు ఎస్ ఓ టి రాజేంద్రనగర్ నిషేధించబడిన మాదక ద్రవ్యాల రవాణాను అడ్డుకున్నారు తెలంగాణ రాష్ట్రం అబాద్ - స్వాధీనం చేసుకున్న (120) కేజీల గంజాయి, రూ. 24,00,000/- మరియు (02) నాలుగు చక్రాల వాహనాలు ,(04) మొబైల్ ఫోన్‌లు, 05.09.2023 న సాయంత్రం గంటల సమయంలో, నిర్దిష్ట సమాచారం మేరకు మోకిలా పోలీసుల దళారులు ప్రత్యేక కార్యాచరణ బృందం (ఎస్ ఓ టి), రాజేంద్ర నగర్ జోన్ యాప్‌తో పాటు ముగ్గురు మాదకద్రవ్యాలు, రూ. విలువ చేసే (120) కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 24,00,000/మరియు 02 ఫోర్ వీలర్ వాహనాలు, (4) మొబైల్ ఫోన్లు. నిందితుడి వివరాలు:-

ఏ-1 చెరుకుపల్లి శ్రీకాంత్
ఏ-2 శ్రీనివాస్ ప్రేమ్ కుమార్
ఏ-3 జాన్ జడ్సన్
ఏ-4) వెంకీ (పరారీలో ఉన్నాడు) (నిందితుడు ఏ-1 నుండి ఏ-3 వరకు 05.09.2023న ఈరోజున అరెస్టయ్యాడు) యొక్క ఫైల్ నిందితులు: ఏ-1 మద్యపానం, గుట్కాలు నమలడం మరియు ఇతర చెడు అలవాట్లకు బానిస అయ్యాడు మరియు అతను జీవనోపాధి కోసం ఎటువంటి పని చేయడు, ఎందుకంటే డబ్బు లేకపోవడంతో ఏ-1 అతని చెడు అలవాట్లను తీర్చలేకపోయాడు. ఏ-1 తన అక్రమ సంపాదన కోసం చోరీలకు పథకం పన్నగా, ఏ-1 తన కొందరు స్నేహితులతో కలిసి హయత్ నగర్, ఘట్‌కేసర్, మేడిపల్లి, బాలాపూర్, కీసర, పటాన్‌చెరు పరిధిలో ఆస్తి అక్రమాలకు పాల్పడ్డాడు.ఆ కేసుల్లో పోలీస్‌స్టేషన్‌లలో అరెస్ట్ చేశారు. ఏ-2 మరియు ఏ-3 రెండూ తమిళనాడు రాష్ట్రానికి చెందినవి మరియు వారు స్నేహితులు. ఇంకా వారు ఏ-1తో అనుబంధంగా ఉన్నారు. ఆ తర్వాత బెంగళూరు నగరంలో గంజాయిని అక్రమంగా విక్రయించేందుకు పథకం పన్నారు. వారి ప్లాన్ ప్రకారం ఏ-1 31-08-2023న విజయవాడకు వెళ్లి ఒక సెల్ఫ్-డ్రైవ్ కారును అద్దెకు తీసుకుంది, అనగా వివాహానికి హాజరు కావడానికి బెంగళూరుకు వెళ్లమని చెప్పి డయల్ చేయడం ద్వారా %ూా-39ూా%-8073 నంబర్ గల టయోటా అర్బన్ క్రూయిజర్ కారును అద్దెకు తీసుకున్నారు.

. తదుపరి ఏ-1 పేర్కొన్న కారులో మల్కన్‌గిరి అటవీ ప్రాంతానికి వెళ్లాడు, ఆపై అతను ఏ-4 వెంకీని కలిశాడు, అతను వినియోగదారులకు గంజాయిని సరఫరా చేస్తాడు మరియు ఏ-4 నుండి ఒక మొత్తం చెల్లించి %ఖ+%కి 120 %స్త్రం ఏ =ం%.500/- కొనుగోలు చేశాడు. రూ.50000/- అడ్వాన్స్‌గా. అప్పుడు ఏ-1 గంజాయిని పైన చెప్పిన కారు అనగా అర్బన్ క్రూయిజర్ కారు డిక్కీలో ఎక్కించుకుని అదే కారుతో అటవీ ప్రాంతం నుండి బయలుదేరాడు. ఇంతలో ఏ-1 ఏ-2కి కాల్ చేసాడు మరియు అతను మలకన్‌గిరి అడవి నుండి గంజాయితో ప్రారంభించాడని మరియు దారిలో పోలీసుల తనిఖీలను నివారించడానికి పైలట్ కోసం ఒక కారును ఏర్పాటు చేయమని ఏ-2కి సూచించాడని తెలియజేసాడు, ఆపై ఏ-2 అతనిని కలుసుకున్నాడు స్నేహితుడు అనగా ఏ-3 మరియు అదే ఏ-3కి తెలియజేయబడింది. ఏ-1 సూచన మేరకు, ఏ-2 %ుచీ3ూణ%-3435 గల అతని స్కోడా కారును తీసుకొని ఎల్లెందు శివార్లలో అతనిని కలిశాడు. వారి పథకం ప్రకారం వారంతా గంజాయితో ఉన్న రెండు కార్లపై పైన తెలిపిన వివరాలపై బెంగళూరుకు వెళ్తున్నారు,

విశ్వసనీయ సమాచారం మేరకు మోకిలా పీఎస్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు, ఇంతలో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్న ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చేరుకున్నారు. పోలీసులు వాటిని పట్టుకుని, వస్తు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు, అంటే,

1) 120 కిలోల ఎండు గంజాయి,
2) నంబర్ %ూా-39ూా%-8073 కలిగిన ఒక అర్బన్ క్రూయిజర్ కారు,
3) %ుచీ-3ూణ%-3435 కలిగిన ఒక స్కోడా కారు మరియు
4) నాలుగు గౌరవనీయులైన మధ్యవర్తుల సమక్షంలో పంచనామా కింద నిందితులు ఏ-1 నుండి ఏ-3 వరకు ఉన్న సెల్ ఫోన్‌లు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీ. జగదీశ్వర్ రెడ్డి, రాజేంద్ర నగర్ జోన్ డీసీపీ శ్రీ ఎంఏ రసీద్, డీసీపీ ఎస్‌ఓటీ- సైబరాబాద్ ఏసీపీ నార్సింగి శ్రీ. ఎస్.లక్ష్మీనారాయణ, మోకిల ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.నరేష్, ఎస్‌ఓటీ రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీరమణారెడ్డి, ఇన్‌స్పెక్టర్ విజయ్ నాయక్, ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఆయన బృందం పీసీలు రాజవర్ధన్, రాజు, పాండు, రమేష్ పాల్గొన్నారు.

## స్పీకర్ పోచారం కు మద్దతు తెలిపిన రాయ కూర్ గ్రామస్తులు..



**బాన్సువాడ డివిజన్ సెప్టెంబర్ 8 సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ శాసనసభ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించిన రుద్రూరు మండలం రాయకూరు గ్రామ కుల సంఘాల ప్రతినిధులు. కుల సంఘాల పెద్దలు, నాయకులు బాన్సువాడ లోని నివాసంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కు కలిసారు. తమ గ్రామానికి అవసరమైన అన్ని మౌళిక సౌకర్యాలను కల్పించడంతో పాటుగా కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా పోచారం శ్రీనివాసరెడ్డి కి ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ రాయకూరు గ్రామ కుల సంఘాలు చేసిన తీర్మానాల కాపీని పోచారం అందజేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి నాయకుడు పుట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. వెనుకబడిన బాన్సువాడ ను వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేశారు. ఇంతటి అభివృద్ధి కేవలం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వల్లనే జరిగింది. భవిష్యత్తులో ఎవ్వరూ వచ్చిన ఇందులో పదోవంతు కూడా పనులు చేయరు. పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు. గులాబీ జెండా తప్ప తమ గ్రామంలో వేరే జెండాలకు అనుమతి లేదని, ఎన్నికల ప్రచారం కోసం వేరే పార్టీల అభ్యర్థులు తమ గ్రామానికి రావద్దని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో
రాయకూరు సర్పంచ్ బేగరి గంగారాం, ఉప సర్పంచ్ పందిరోళ్ళ గంగారాం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పి. లక్ష్మయ్య, %ూవీజ% డైరెక్టర్ గోవిందరావు పటేల్, కుల సంఘాల అధ్యక్షులు కాటే సంతోష్, ఎర్రోల్ల పోశెట్టి, బాబూరావు, కురుమ గంగారాం, సాయిలు, పి గంగారాం, షేక్ గౌస్, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంలో మంత్రి ఎర్రబెల్లి

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంతోష్**

**సెప్టెంబర్ 7 తొర్రూర్ డివిజన్ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఝాన్సీ రెడ్డి ప్రచారంలో భాగంగా గోడలపై పెయింటింగ్ తో వ్రాయించిన వాల్ రైటింగ్లను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలనుసారం చెడిపి వేయడం సిగ్గుచేటని పేర్కొంటూ మంత్రి దయాకర్ రావు ఓటమి భయంతో ఇలాంటి పనులు చేయించడం సిగ్గుమాలిన చర్య అని ఎద్దేవా చేస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మంత్రి దయాకర్ రావుని చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి పంపే ఆలోచనలో ఉన్నారని తెలుపుతూ స్థానికురాలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఝాన్సీ రెడ్డి గెలిపించుకొనుటకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారంటూ గత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మంత్రి దయాకర్ రావు హయాంలో నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడిందని మాటలు తప్ప చేతుల్లో కనబడిన అభివృద్ధిని ఎర్రబెల్లి పదేపదే నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని గొప్పలు చెప్పడం తప్ప అభివృద్ధి చేయడంలో శూన్యమని




అన్నారు. నియోజవర్గంలో ఝాన్సీ రెడ్డికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి దిగజారుడు పనులకు పూనుకోవడం ఎంతవరకు సమంజసమని అంటూ ఓడిపోతాననే భయంతో మంత్రి ఎర్రబెల్లికి వెన్నులో వణుకు పుట్టి కాంగ్రెస్ పార్టీపై విషయం కక్కుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరియు పాలకుర్తి నియోజకవర్గం లో రాబోయే రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధించి కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం ఖాయమన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి



**సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదగోని లచ్చయ్య - యాదమ్మ గార్ల కుమారుడు బిఆర్ఎస్ యువ నాయకులు మాదగోని ఆంజనేయులు - నాగమణి గార్ల వివాహానికి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి దంపతులు,ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## ఎల్ ఓ సి పత్రాన్ని అందచేసిన సర్పంచ్


CHIEF MINISTER'S OFFICE

Lr. No. 8152/CMRF-LOC/2023, Dated: 04-09-2023

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R).

Sir,


Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R) towards treatment of individuals-Reg

Ref:- 12. Letter from the Sri Malla Reddy.CH, Hon'ble Min for Labour & Employment, dt.:02-09-2023

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sri. V. Eshwaraiah, S/o Sri. V. Mysaiah, PLOT NO. 266, Chowdariguda Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District. to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only)(after submitting the bills).

Necessary action may please be taken for providing treatment to the individuals and send the bills after completion of the treatment.



**సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**మేడ్చల్ జిల్లా బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గౌరవ చామాకురా మల్లారెడ్డి అనుశాసారం తో చౌదరిగూడ సర్పంచ్ ఆధ్వర్యం లో కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి పత్రాన్ని అందిస్తున్న సర్పంచ్ రమాదేవి రాములు గౌడ్ చౌదరిగూడ గ్రామ పరిధిలో లో వెంకటాద్రి టౌన్షిప్ కాలనీ లో వి.ఈశ్వరయ్య చికిత్సా నిమిత్తం ఎల్ ఓ సి కొరకు సర్పంచ్ శ్రీమతి%డ%శ్రీ బైరు రమాదేవి రాములు గౌడ్ విన్నవించడం తో వారు వెంటనే స్పందించి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు ఛామకుర మల్లారెడ్డి కి తెల్పడం తో వారు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి పత్రాన్ని గౌరవ సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ నివాసం వద్ద కుటుంబ సభ్యులకు తమ చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రజలకు హాస్పిటల్స్ లో కానీ వారికి సీఎం రిలీఫ్ ఫండ్స్ కానీ వారి హాస్పిటల్స్ నుండి ఎ పని ఉన్న నాకు తెలియపరిస్తే తోచిన విధంగా హాస్పిటల్ బిల్స్ పెడితే వారికి నేను తప్పకుండా దగ్గర ఉండి సహాయం చేస్తాను అని సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పసుమాల బాలపెంటి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర ఏడాది సందర్భంగా స్ఫూర్తి ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

- రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర చరిత్రలో లిఖించిన రోజు
- టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** భారత్ జోడోయాత్ర సంవత్సరం పూర్తి చేస్తున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుండి మంచాల్ మండల్ నోముల రాహుల్ రాజీవ్ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర 2022 లో కార్యక్రమాన్నికి చేపట్టి సంవత్సరమైనందున రంగారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ చల్లా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి మంచాల మండలం నోముల లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలో సమర్పించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

భారతదేశ పేద ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులైన ఆదాని అంబానీలకు దోచిపెడుతూ పబ్బం కడుపుకుంటున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని చెప్పారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలు పెంచుతూ.. నోట్ల రద్దును చేస్తూ.. మతం పేరుతో దేశాన్ని విభజిస్తూ విద్వేష పాలన కొనసాగిస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపికి తోక పార్టీగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి బంధుప్రీతికి భూకబ్జాలకు పేపర్ లీకేజ్ లకు కేరాఫ్ గా మారి ప్రజల సంపదను దోచుకు తింటుందని ఆరోపించారు. బిజెపికి గుత్తేదారుగా ఉన్న కల్వకుంట్ల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ పొలిమేరల నుండి తరిమి కొట్టడం ఖాయమని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను కబ్జాల పేరుతో అధికార పార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్రంలో కేంద్రంలో మన నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అని పేద ప్రజల కోసం అట్టి జెండా అండగా ఉంటుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్యాక్రాంతం అవుతున్న భూములను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు అందజేస్తామని తెలియజేశారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ఇప్పటికే నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర పేరుతో ప్రతి గ్రామంలో పేద ప్రజల కష్టాలను తెలుసుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ లను ప్రతి పేదవాడికి అందజేసే విధంగా త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రజలను సమయత్తం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహిపాల్, జడ్పిటిసి దాసు గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చిలుక మధుసూదన్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ టీపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ వేదురే యోగేందర్ రెడ్డి, మంచాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వింజమూర్ రామ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుణమోని జయమ్మ, మాజీ సర్పంచ్ నోముల ముత్తమయ్య, నాయని సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ అమృత సాగర్, ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, మంకాల దాసు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బుగ్గ రాములు, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు ఎడ్మా నరేందర్ రెడ్డి, మంచాల మండల కో ఆప్షన్ నెంబర్ వాజిద్ భాయ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాశం వెంకటేష్, సీనియర్ నాయకులు పల్లాటి జంగయ్య, కందకట్ల జైపాల్ రెడ్డి, దూసరి శ్రీనివాస్, భాస్కర్, యాచారం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ తదితరులు కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుర్తి శాసనసభ్యుడిగా పోటీ చేసేందుకు నాకు అవకాశం కల్పించండి.

- బిజెపి నాయకులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి.
- బీజేపి రాష్ట్ర కార్యాలయంలో శాసనసభ్యుడిగా అవకాశం కోసం దరఖాస్తు.



**తొర్రూర్ డివిజన్ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** భారతీయ జనతా పార్టీ నుండి పాలకుర్తి నియోజకవర్గం లో శాసనసభ్యుడిగా పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని బిజెపి నాయకులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి అన్నారు.


గురువారం హైదరాబాదులోని నాంపల్లిలో ని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి పార్టీ నుండి శాసనసభ్యులుగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరులో (ఏబీవీపీ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కళాశాల అధ్య క్షునిగా, మండల కో-కన్వీనర్, సహభాగ్ ప్రము ఖ్, భాగ్ ప్రముఖ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా, బీజేవైఎం భారతీయ జనతా యువమోర్చా పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గా, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గా, బీజేపీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గా పలు బాధ్యతలు నిర్వహించడం జరిగిందని, శాసనసభ్యులుగా పాలకుర్తిలో పోటీ చేసేందుకు నాకు అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా రెడ్డి సామాజిక వర్గం ఓట్లు నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నాయని, రెడ్డి సామాజిక వర్గమైన నాకు పాలకుర్తి నియోజకవర్గ టికెట్ కేటాయిస్తే రెడ్డి సామాజిక వర్గ ప్రజలను ఐక్యం చేసి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర పార్టీ అధిష్టానం పాలకుర్తి నియోజకవర్గం పై సమగ్ర విచారణ జరిపి రెడ్డి సామాజిక వర్గమైన నాకు అవకాశం కల్పించాలని అన్నారు.

## కోదండ రామస్వామి ఆలయంలో వడ్త్యా దేవేందర్ నాయక్ పూజలు



**సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ ::** గోకులాష్టమిని పురస్కరించుకొని ఈరోజు శిరసనగండ్ల గ్రామంలో వెలసిన అతి మహిమానితమైన సీతా సమేత కోదండరామస్వామిని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్ గార్లతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ ఈ సందర్భంగా ఆయన దేవరకొండ నియోజకవర్గమంతా వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా పాడి పంటలు, పిల్ల పాపలతో, ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సుఖంగా ఉండాలని మనసారా భగవంతుణ్ణి కోరుకున్నారు. ప్రజలంతా భక్తి భావాలను అలవర్చుకొని సమాజంలో రోజురోజుకీ పేరుకుపోతున్న అశాంతిని రూపుమాపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. యువకులంతా వ్యసనాలకు, చెడు సహవాసాలకు వెళ్ళకుండా ఆదర్శవంతమైన మార్గాన్ని అనుసరిస్తూ ఆయా వృత్తులలో నైపుణ్యం సాధిస్తూ మన దేవరకొండ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. గతపాలకులు విస్మరించిన దేవాలయాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహర్దశకు చేరుకున్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారికున్న దైవ చింతనతో ఆలయాలలో దూప దీప నైవేద్యాలకు ఆయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించడమే కాకుండా శిథిలావస్థకు చేరుకున్న దేవాలయాలను పునః నిర్మించి అలయాటి శ్రీకృష్ణ దేవరాయల కాలాని గుర్తు చేశారని అన్నారు. ఆర్థిక భారంతో జీవనం సాగించే అర్చకులను ఆక్కున చేర్చుకున్నారని అన్నారు. ఇవే కాకుండా రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మరిన్ని నూతన సంక్షేమ కార్యక్రమాలకు స్వీకారం చుట్టబోతోందని ఆశభావం వ్యక్తం చేశారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్త్య దేవేందర్ నాయక్



**శుభ తెలంగాణ :** చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు యర్ర జైపాల్ రెడ్డి, అలివేలు గార్ల కుమారుడు "జై హింద్ రెడ్డి, సుగంధి రెడ్డి" ల వివాహం ఈరోజు హైద్రాబాద్ బి. డి. రెడ్డి గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు వరుడి తల్లిదండ్రుల ఆహ్వానం మేరకు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్ గార్లతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ ఈ శుభ సందర్భంలో ఆయనతోపాటు బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడ్పుల గోవింద్ యాదవ్, సర్పంచ్ పాప నాయక్, యంపిటిసి బిక్కు నాయక్, భారత్, వంకుడావత్ బాలు, లక్ష్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్పీకర్ పోచారం కు మద్దతు తెలిపిన రాయ కూర్ గ్రామస్తులు..

**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ శాసనసభ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించిన రుద్రూరు మండలం రాయకూరు గ్రామ కుల సంఘాల ప్రతినిధులు. కుల సంఘాల పెద్దలు, నాయకులు బాన్సువాడ లోని నివాసంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కు కలిసారు. తమ గ్రామానికి అవసరమైన అన్ని మౌళిక సౌకర్యాలను కల్పించడంతో పాటుగా కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా పోచారం శ్రీనివాసరెడ్డి కి ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ రాయకూరు గ్రామ కుల సంఘాలు చేసిన తీర్మానాల కాపీని పోచారం అందజేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి నాయకుడు పుట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. వెనుకబడిన బాన్సువాడ ను వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేశారు. ఇంతటి అభివృద్ధి కేవలం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వల్లనే జరిగింది. భవిష్యత్తులో ఎవ్వరూ వచ్చిన ఇందులో పదోవంతు కూడా పనులు చేయరు. పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.

గులాబీ జెండా తప్ప తమ గ్రామంలో వేరే జెండాలకు అనుమతి లేదని, ఎన్నికల ప్రచారం కోసం వేరే పార్టీల అభ్యర్థులు తమ గ్రామానికి రావద్దని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయకూరు సర్పంచ్ బేగరి గంగారాం, ఉప సర్పంచ్ పందిరోళ్ళ గంగారాం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పి. లక్ష్మయ్య, %ూవీజ% డైరెక్టర్ గోవిందరావు పటేల్, కుల సంఘాల అధ్యక్షులు కాటే సంతోష్, ఎర్రోల్ల పోశెట్టి, బాబూరావు, కురుమ గంగారాం, సాయిలు, పి గంగారాం, షేక్ గౌస్, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# షాబుద్దీన్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొర్రూర్ డివిజన్ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** ఈ రోజు పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి షరీఫ్ గారి తండ్రి ఎండి షాబుద్దీన్ (47) ఆరోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాడ్ల ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందాచేసి వారితో మాట్లాడుతూ మికు మీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో పెద్ద వంగర మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గంజి విజయపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి సైదులు గౌడ్, ఓరిగంటి సతీష్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, యూత్ ఉపాధ్యక్షులు పబ్బోతి సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుమలరెడ్డి, తోటకూర శ్రీనివాస్, ఎల్.బి తండా ఉపసర్పంచ్ కాండీయా, చిట్యాల గ్రామ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ఆవుల మహేష్, యూత్ ఉపాధ్యక్షులు గుంటుక శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్ చరణ్ తేజ్, సీనియర్ నాయకులు పులుగుజ్జ శ్రీధర్, కందుల యాకయ్య, యుత్ నాయకుల పాక వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి BRS లో చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి





**సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మండలం, కంటాయపాలెం మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య, హరిపిరాల, దుబ్బ తండా, మంగళి సాయి తండాకు చెందిన కాంగ్రెస్ నేత జాటోత్ భాస్కర్ అధ్వర్యంలో 20 మంది, కొడకండ్ల మండలం, రామవరం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రావణ్, ప్రశాంత్ యాదవ్ ల అధ్వర్యంలో 50 మంది %దీ=ూ% పార్టీలో చేరగా, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ గారు, మంత్రి ఎర్రబెల్లి గారు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు చూసి %దీ=ూ% పార్టీలో చేరుతున్నాం అన్నారు.

పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ... పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి %దీ=ూ% పార్టీని గెలిపించడానికి శాయ శక్తుల కృషి చేయాలి అన్నారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**శుభ తెలంగాణ :** అడ్డగూడూరు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రిన్సిపల్ రూప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులంతా కేరింతలు కొడుతూ ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులంతా గోపిక, గోపాలుని వేషధారణలో ఆకర్షణయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రూప,అధ్యాపకులు అశ్విని,శ్రావణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్ర నేటికి సంవత్సరం పూర్తి



**తొర్రూర్ డివిజన్ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** రాహుల్ గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా %జూఎఎ% అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారం పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి పాలకుర్తి లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టిన పాలకుర్తి %మీూూ% టికెట్ ఆశిస్తున్న టీపీసీసీ %చీ=×% సెల్ కన్వీనర్ %ణ=% ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న హైదరాబాద్ లో సోనియా గాంధీ హాజరు అవుతున్న భారీ బహిరంగ సభకు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ( %×ూజ%) తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ గంగసాని రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి దామోదర్ రెడ్డి,అల్లం ప్రదీప్ రెడ్డి,మాజీ %ఎజూజూ% గడ్డం యాక సోమన్న,మాజీ ఎంపీపీ యాకయ్య,పూస భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ భూక్యా రవీంద్ర నాయక్,%జుశ% ఎంపీటీసీ భానోతు యాకుబ్ నాయక్,%ర% సెల్ అధ్యక్షులు రాహుల్ నాయక్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# ఎరుకల మహిళల హక్కులకై పోరాటం చేయాలి

● ఎరుకల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ఎరుకల మహిళల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై పోరాటాలే శరణ్యమని ఎరుకల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ పిలుపునిచ్చారు.
ఈనెల 9న తొర్రూరు లో నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించే ఎరుకల మహిళా రణభేరి పోస్టర్లను గురువారం డివిజన్ కేంద్రంలో సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ..... తరాలుగా దోపిడీ, అణిచివేతకు ఎరుకల మహిళలు గురవుతున్నారని, స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లయినా ఎరుకల మహిళల బతుకులు నేటికీ మారలేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎరుకల మహిళల్లో నిరక్షరాస్యత రేటు ఎక్కువగా ఉందన్నారు. వారిని విద్య వైపు ప్రోత్సహించడంలో ప్రభుత్వాల కృషి నామ మాత్రమేనన్నారు. పందుల పెబ్బకంతో జీవన ఉపాధి పొందే ఎరుకల మహిళలు ప్రభుత్వాల చర్యలతో వృత్తిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసి, ఎరుకల సామాజిక వర్గ జనాభా ఉందని, జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించడం లేదని తెలిపారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న ఎరుకల మహిళలకు ప్రత్యేక పథకాలు అమలుచేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయపురం శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు మాదగాని నరేష్, తొర్రూరు అధ్యక్షుడు తిరుపతి ఏసు, దంతాలపల్లి అధ్యక్షుడు మానుపాటి సారంగం, పెద్ద వంగర ప్రధాన కార్యదర్శి మాదగాని వెంకన్న ప్రతినిధులు శ్రీను, నడిగడ్డ ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెర్లపాలెం వాసికి అభయ ఫౌండేషన్ వారి చేయూత

● 100 స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిట్టి మల్ల మనోజ్ కుమార్



**శుభ తెలంగాణ :**ఐఐటి మండిలో సీటు సాధించిన చెర్లపాలెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ధర్మారపు వాణిశ్రీ కి అభయ ఫౌండేషన్ విద్యార్థిని చదువు నిమిత్తం అభయ ఆస్తం అందించింది.
విద్యార్థిని పరిస్థితిని గుర్తించిన 100 స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిట్టి మల్ల మనోజ్ కుమార్ అభయ పౌండేషన్ ప్రతినిధులతో మాట్లాడి విద్యార్థినికి ల్యాప్ టాప్ అందించారు. మూడేళ్ల పాటు ఏడాదికి రూ.50 వేల చొప్పున రూ.1.50 లక్షల హాస్టల్ ఫీజు చెల్లించేందుకు అభయ ఫౌండేషన్ ప్రతినిధులు అంగీకరించారు. ఈ సందర్భంగా 100స్మైల్స్ ఫౌండేషన్ ఫౌండర్ చిట్టి మల్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారి ప్రతిభను గుర్తించి సానబెడితే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు.
చెర్లపాలెం విద్యార్థిని వాణిశ్రీ ప్రతిష్టాత్మక మండి ఐఐటీ కళాశాలలో సీటు సాధించడం గర్వకారణం అని తెలిపారు. ఏ ఒక్క పేద విద్యార్థి ఫీజులు చెల్లించలేక చదువు మధ్యలో ఆపకూడదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో 100 స్మైల్ ఫౌండేషన్ సలహాదారు చిట్టిమల్ల మహేష్, విద్యార్థిని తండ్రి ధర్మారపు నాగయ్య లు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ వోసీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**శుభ తెలంగాణ :**మహబూ బాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల శ్రావణ్ బైక్ యాక్సిడెంట్ గురై నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకొని గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టి తీసుకువెళ్లడం తో వెంటనే మంత్రి స్పందించి చికిత్స అవసరం అయినా వైద్య ఖర్చులకోసం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రెండు లక్షల రూపాయలు ఎల్ఓసి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు చేయించి,బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు.ప్రైవేట్ దవాఖానలో వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయ నిధి వరంగా మారిందన్నారు.పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళండి. అధికార పార్టీ అక్రమాలను ఎండగట్టండి.

## మీకు అండగా నేనుంటాను. - హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి





**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**పాలకుర్తిలో గత పదేళ్ళలో అనుకున్నంత అభివృద్ధి చెందలేదు. 3 దశాబ్దాలుగా పాలకుర్తి ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేశాను.తొర్రూరులో నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకులకు ఎవ్వరూ భయపడకండి, ధైర్యంగా పోరాడండి, మీకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటాను. మేం చేసిన సేవా కార్యక్రమాలను మరియు పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్ళండి. బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను కూడా ప్రజలకి వివరించేల గ్రామ, మండల స్థాయి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీ క్రిష్ణ గారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుంది. కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ అరాచకాలను క్షేత్ర స్థాయికి తీసుకువెళ్ళి ప్రజలకు వివరించడం ద్వారా అక్కడ కాంగ్రెస్ గెలుపుకు సోషల్ మీడియా కీలకంగా వ్యవహరించింది. తెలంగాణలో అదే విధంగా కృషి చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ కో ఆర్డినేటర్లు నక్క యాక స్వామి, కొండ శ్రీను, మండల మరియు గ్రామ కో ఆర్డినేటర్లు పాల్గొనడం జరిగింది.

# పేదలపై బారాలు మోపిన ప్రభుత్వాలను గద్దె దించండి.

● సిపిఎం నాయకులు బొల్లం అశోక్, యాకుబ్ ల డిమాండ్



**శుభ తెలంగాణ :**పేదలపై భారాలు మోసే ప్రభుత్వాలను గద్దె దించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అశోక్, యాకుబ్ లు డిమాండ్ చేశారు. సోమవారం తొరూర్ మండలం కంటయపాలెం, గుర్తురు పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని రాష్ట్ర కమిటీ లో పిలుపులో భాగంగా గ్రామాలలో ఆందోళనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఎం తొరూర్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు హాజరై మాట్లాడుతూ,
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారని వారు అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 500 రూపాయలు ఉంటే బిజెపి అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో 8సార్లు గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల జీవితాలతో ఆటలాడుకుంటుందని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 200 రూపాయలు తగ్గించి గ్యాస్ ధర తగ్గించామని సంకలు కొడుతుందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఉప్పులు, పప్పులు నూనె, చింతపండు, తదితర రేట్లు విపరీతంగా పెంచి సామాన్యులపై మోయలేని భారం వేస్తుందని విమర్శించారు, తక్షణమే ప్రభుత్వాలు స్పందించి పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు. పేదలకు మేలు చేయాల్సినటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పేదల మీద భారాలు మోపి కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మేల్కొని పేదలపై మోపిన బారాలను తగ్గించాలని, అధికంగా పెరిగినటువంటి నిత్యవసర వస్తువుల ధరను తగ్గించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరినీ కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, బోర స్వామి, తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, ఉమగాని యాకయ్య, జితేందర్, ఎల్లయ్య ,కుమార్, జెళ్ల శీను, పరశురాములు, సోమయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



**శుభ తెలంగాణ :**పెరిగిన ధరను తగ్గించాలని కేంద్ర పార్టీ పిలుపులో భాగంగా సిపిఎం యాచారం మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సాగర్ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరైనారు .అనంతరం మాట్లాడుతూ.... పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర సరుకులు, పెట్రోల్,డీజిల్, ధరలు మెడిసిన్ ధరలు,గ్యాస్,వంట నూనె,పప్పు, ఈ ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు విలవిలాడుతున్నారన్నారు .
పెరిగిన ధరలను కట్టడి చేయవలసిన ప్రభుత్వం తమకేమీ పట్టినట్లు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. నిత్యం ఇంట్లో వాడుకునే వస్తువులు ధరలు దడ పుట్టిస్తున్నాయన్నారు . పెరిగిన ధరలతో ఏది కొనలేని పరిస్థితి ఏర్పడి ఉపాసం ఉండే పరిస్థితి వస్తుందని అన్నారు. రోజంతా కష్టపడి పనిచేసిన డబ్బులు కూరగాయలకు నిత్యవసర సరుకులుకే సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పెరిగిన ధరలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫ్లమయ్యేవని అన్నారు. కాబట్టి ఈ పెరిగిన ధరలు తగ్గించాలని దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వాలు స్పందించి సామాన్య ప్రజలకు ధరల భారం పడకుండా వెంటనే పెంచిన నిత్యవసర ధరలు తగ్గించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజలందరిని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ,జిల్లా కమిటీ సభ్యులు, పెరుమండ్ల అంజయ్య,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు, పెండ్యాల బ్రహ్మయ్య,ఆలంపల్లి జంగయ్య చందు నాయక్, మండల కమిటీ సభ్యులు నానక్ నగర్ సర్పంచ్, దంతుక పెద్దయ్య, కొత్తపల్లి ఉపసర్పంచ్ కావలి జగన్, ఎంజే. వినోద్ కుమార్, తావు నాయక్,అమీర్పేట్ మల్లేష్, శ్రీమన్నారాయణ,నాయకులు, భూషణ్,బర్ల మల్లేష్ ఆంజనేయులు,విప్లవ్ కుమార్, కృష్ణ,రాము,కృష్ణ, పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వలిగొండ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలోనీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెలువర్తి యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ యువకులు, మహిళలు ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, యాదవ సంఘం అధ్యక్షులు చెముడాల మల్లేశం, చెముడాల శ్రీను, చెముడాల కిష్టయ్య, చెముడాల నర్సింగ్, చెముడాల చంద్రయ్య, కల్యూరి చంద్రయ్య, ఉక్కుర్తి రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శంభుని గూడెం గ్రామంలో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ దళిత మండల కమిటీ సభ్యులు



**వలిగొండ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలంలోని శంభుని గూడెం గ్రామంలో పర్యటించిన దళిత మండల కమిటీ సభ్యులు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను జరుగుతున్న అభివృద్ధిని గ్రామ ప్రజలకు వివరించారు.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ప్రతి ఇంటికి త్రాగునీరు ప్రతి ఇంటికి ఏదో ఒక దశలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు . ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి ఎప్పటికప్పుడు సమస్యలను తీసుకెళ్తూ నిధులు మంజూరు చేయించి సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకురాలు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ గారు అన్నారు... రాబోయే ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా బానోత్ హరిప్రియ గారు భారీ మెజార్టీతో గెలుస్తారని అలాగే ముచ్చటగా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారే హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాలే ప్రసాదరావు, మంద రాజు, కుమ్మరి కిరణ్, ముచ్చ జయరాజు, కనకం రమణయ్య పాల్గొన్నారు

# ఈ ఎంపీడీఓ మా కద్దు

- పంచాయతీ కార్యదర్శిలకు అండగా ఉంటాం
- ఎంపీడీఓ తీరుపై మండి పడ్డ ఎంపీపీ చింత స్వప్న రవి
- సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు శ్వేతా శేఖర్ రెడ్డి



**శుభ తెలంగాణ :**మండల పరిధిలో మీరు అభివృద్ధి అధికారి కదా ఇన్ని రోజులు మీ పరివేక్షణ ఏమైంది పంచాయతీ కార్యదర్శుల సమయపాలన ఇప్పుడు గుర్తుకు వస్తుంద పారిశుద్ధ్యం ఇప్పుడు గుర్తుకు వస్తుంద టేక్మాల్ మండల ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న భారతి మండల పంచాయతీ కార్యదర్శి లను మానసికంగా వేధిస్తూ ప్రజాప్రతినిధులు లెక్కచేయకుండ తమకు ఇష్టమచినట్టు వ్యవహరిస్తున్న ఎంపీడీఓ తీరుపై ఎంపీపీ చింత స్వప్న రవి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు శ్వేత శేఖర్ రెడ్డి.మండల సర్పంచ్ లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులనూ తన ఇంటి నౌకారులుగా వారిని ఇబ్బందులు పెట్టేవారు.మండల పంచాయతీ కార్యదర్శులకు అండగా ఉంటాము అని టేక్మాల్ మేజర్ గ్రామ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్ మండల సర్పంచ్ లు అన్నారు.ప్రజలకు సేవలందిచాల్సిన ఎంపీడీఓ ప్రజలు సమస్యలను విన్నవెంచేందుకు వస్తే నా ఛాంబర్లకు ఎందుకు వచ్చినవు ఎవరిని అడిగి వచ్చినవు అని ప్రజలను అటెండర్ లను తిట్టడ చేసివారు ఒక మహారనిలగా వ్యవహాటించేవారు.ఎంపీడీఓ తీరుపై స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ గారికి జిల్లా కలెక్టర్ గారికి ఎంపీపీ సర్పంచ్ లు విన్నవించడం జరిగింది వెంటనే ఎంపీడీఓ గారిని బదిలీ చేయాలని కోరడం జరిగింది

## టేక్మాల్ ఎంపీడీవో బదిలీకి రాజకీయం



**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా చేపట్టిన భారతి ని బదిలీ ని చేయించాలంటూ రాజకీయం చేస్తున్న వైనం ఇది. గత కొన్ని నెలలుగా పదవి చేపట్టి ఇలాంటి ఆరోపణ లేకుండా సజావుగా సాగుతున్న మండల పరిషత్ అభివృద్ధిక అధికారి భారతిని ఎలాగైనా ఇక్కడి నుండి పంపివేయాలని కొందరు రాజకీయ నాయకులు కంకణం కట్టుకున్నట్టు తెలుస్తుంది. ఈమె ఉంటే తాము అనుకున్నట్టు చేయలేకపోతున్నామని భావించి సంబంధిత అధికారుల మద్దతు కూడగట్టుకుని పంచాయతీ కార్యదర్శుల ను ఎమ్మెల్యే వద్దకు కలెక్టర్ వద్దకు పంపినట్టు తెలుస్తోంది . ఇది చాలాదన్నట్టు సర్పంచులుగా భార్యలుంటే వారి స్థానాల్లో భర్తలు చలామణి అవుతూ ఆధిపత్యం కొనసాగించడం కుదరక మరియు ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో చేయని పనులకు బిల్లులు చేపించుకోవాలని తాపత్రయంతో కార్యదర్శుల బదిలీ ని కోరినట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రజా సంక్షేమాన్ని మరిచి స్వార్థ ప్రయోజనాల కోసం అధికారిని బదిలీ చేయించడం కోసం మండల సర్పంచులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావని చెప్పొచ్చు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను వదిలిపెట్టి ఎంపీడీవో బదిలీ కోసమే నాయకులు ప్రయత్నాలు చేయడం విచారకరమని పలువురు గ్రామస్తులు ఎద్దేవ చేస్తున్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలియజేసిన హథిరాం నాయక్

- రెగ్యులరైజ్ బిక్ష కాదు మా హక్కు అంటుంది ఉద్యోగస్తులు
- ఉద్యోగస్తుల సమస్య లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన హాథిరాం నాయక్



**శుభ తెలంగాణ :**భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ సమీపంలో ధర్నా చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులకు మద్దతు తెలియజేసిన తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హతీరామ్ నాయక్ వారి బృందం హతీరామ్ నాయక్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్ట్ జి ఓ ప్రకారం సమాన పనికి సమాన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కల్పించాలని వారికీ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విద్యాశాఖలో విలీనం చేయాలనీ తెలియజేసారు 7 రోజులుగా జిల్లా కేంద్రాలలో ధర్నా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా గుర్తించి విద్యాశాఖలో విలీనం చేయాలనీ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో ఉద్యోగ సంఘం నాయకులు శంకర్ నాయక్ భాస్కర్ నాయక్ మోహన్ నాయక్ సురేష్ నాయక్ సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాయకులు సి ఆర్ పి లు ఎం ఐ సి సీవో ఆర్డినేటర్స్ తదితరులు పాలుగోన్నారు

## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**వలిగొండ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :** చౌటుప్పల్ పురపాలక పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఘనంగా శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించి ఉట్టి కొట్టుట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ..

యాదవ కులదైవమైన కృష్ణభగవానుని జన్మదినం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున దేవస్థానం కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. యాదవులు నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలుస్తున్నారని అన్నారు. కలిసి మెలిసి ఉంటె ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్, జిఎంపిఎస్ రాష్ట్ర నాయకులు బండారు నరసింహ, దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు, ఉపాధ్యక్షులు నల్ల పద్మయ్య, గుణమోని లింగస్వామి, ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ, ప్రచార కార్యదర్శి ఎర్ర సాని సతీష్ కుమార్, యాదవ కుల పెద్దలు ఆవుల ఇస్తారి, జటంగి కృష్ణ, ఎర్ర సాని విజయకుమార్, గుణమోని కృష్ణ, అచ్చిని గణేష్, నల్ల పర్వతాలు, నల్ల జంగయ్య, మెండే బుచ్చయ్య, యువజన నాయకులు వర్థం నరేందర్, గుణమోని జానీ, బండారు విక్రమ్, ఆవుల రాజు, అధిక సంఖ్యలో యాదవ కులస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర విజయోత్సవ ర్యాలీ




**శుభ తెలంగాణ :**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తొలి దశ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టి ఏడాది పూర్తయిన సందర్భంగాకాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో తెలంగాణా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు జోడో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. అందులో భాగంగానే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీనియర్ నేత కొలన్. హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు 125 డివిజన్ గాజులరామారంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి.. జోడో విజయోత్సవ ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి మొదలైన ర్యాలీ షాపూర్‌లోని ఇందిరమ్మ విగ్రహం వరకు కొనసాగింది. తొలి విడత భారత్ జోడో యాత్రను గతేడాది సెప్టెంబర్ 7న ప్రారంభించిన రాహుల్ గాంధీ... కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నాలుగు వేలకు పైగా కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఈ యాత్రలో రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ.. వారి సమస్యలు, కష్టాలను తెలుసుకున్నారు. ప్రజల్లో ఒకడిగా. ప్రజల కోసం ఒక్కడుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు తాను అండగా ఉన్నానంటూ రాహుల్ ప్రజలకు భరోసాను కల్పించారు. తొలి విడత జోడో యాత్రతో ప్రజలకు మరింత చేరువయ్యారు రాహుల్ గాంధీ. మొదటిదశ జోడో యాత్రకు ప్రజల నుంచి భారీ స్పందన రావడంతో.. రెండో దశ జోడో యాత్రకు సిద్దమవుతున్నారు రాహుల్ గాంధీ. ఈ యాత్ర గుజరాత్ నుంచి మేఘాలయ వరకు ఉండనుంది. రాహుల్ జోడో యాత్ర చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణులు దేశవ్యాప్తంగా జోడో విజయోత్సవ ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,కోలన్ జీవన్ రెడ్డి, అసిఫ్, అజమ్, సత్తి రెడ్డి, రఫాత్, ఎమ్ .ఎస్ చౌదరి, లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, శ్రీధర్ రెడ్డి, వీర రెడ్డి,ప్రతాప్ రెడ్డి, గణేష్, రాజశేఖర్, వేణు, మొండి సాయి కృష్ణ, తులసి రెడ్డి, షఫీ, ఎండీ.లాయక్, అజయ్, అన్వార్, అయిమాద్, పుల్లెం రాజు, నిఖిల్ రెడ్డి, వసంత్ కుమార్, మహిళ నాయకులు యాదమ్మ, కౌసల్య, గౌసియా, రెహానా బేగం , హసీనా, కుమారి, కమల,రమ్య ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్



**వలిగొండ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర మొదటి సంవత్సరం పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోచేపట్టిన భారత్ జోడోయాత్ర విజయోత్సవ ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడినుండి పాత బస్టాండ్ నుండి వినాయక చౌరస్తా లో మాట్లాడిన పంజాల రామాంజనేయులు గౌడ్ ఈసారి తెలంగాణలో ప్రజలు భారతదేశం ప్రజలందరూ మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తున్నారు అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది ఈసారి భువనగిరి లో ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తే భువనగిరి ఖిలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తానని పంజాల రామాంజనేయులు గౌడ్ స్పష్టంగా మాట్లాడడం జరిగింది.

## నిధులు మంజూరు. ముఖ్యమంత్రి కెసిఆర్. మంత్రులు చిత్రపటానికి పాలాభిషేకం



**శుభ తెలంగాణ :** ప్రజా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని డోర్నకల్ మండలంలో 13 రోడ్లకు నిర్మాణానికి రూ.25.57 కోట్ల ఐటీడీఏ నిధులు మంజూరు చేయించడాన్ని హర్షిస్తూ స్థానిక గాంధీ సెంటర్లో సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్ సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సత్యవతి రాథోడ్ అభ్యర్థన మేరకు సీఎం కేసీఆర్ రోడ్ల నిర్మాణానికి నిధులు చేయడం వర్షినియమన్నారు నియోజకవర్గంలో టిఆర్ఎస్ లోని నాయకులు కార్యకర్తలు అంతా కలిసి ఉంటేనే పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందని అన్నారు పార్టీలోని అన్ని వర్గాల కు చెందిన అర్హులకు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో తాళ్లూరి హనుమంతరావు సురేష్ కుమార్ పాట్నీ, మాదా శ్రీనివాస్ బద్రునాయక్ వీరన్న నాయక్ మండలోజు సుధాకర్ అర్జున్ మైను పాషా సౌజన్ కాపరబోయిన యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ మాలోత్ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్



**శుభ తెలంగాణ ::**టేకులపల్లి మండలం ముత్యాలపాడు క్రాస్ రోడ్ సర్పంచ్ మాలోత్ సురేందర్ నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత వారి స్వగృహము నందు మర్యాదపూర్వకంగా కలిసిన యోగక్షేమాలు తెలుసుకున్నారు సర్పంచ్ సురేందర్ నాయక్

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు




**వలిగొండ సెప్టెంబర్ 7 శుభ తెలంగాణ :**గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమా చారి పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణ పరమాత్మ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :**శ్రీ కృష్ణాష్టమి పర్వదినంను పురస్కరించుకుని హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడా లో గల శ్రీ కృష్ణ దేవాలయంలో జరిగిన శ్రీ కృష్ణ పరమాత్మ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భుమి మీద అవతరించిన అవతార పురుషుడు కృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ కృష్ణాష్టమి శు భాకాంక్షలు తెలియచేస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , హాఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాలా హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్దన్, బాబు మోహన్ మల్లేష్,మల్లేష్ యాదవ్, హరి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com